
# పరువు కోసం



రాత్రి పన్నెండు గంటల వేళ ఊరంతా నిద్రపోతూంది ఆ నిశ్శబ్ద నిశీధిలో మేలుకొన్నది వెంకునాయుడుగారిల్లు

నాయుడుగారు హరికెన్ లాంతరు పట్టుకొని అటూ, ఇటూ తిరుగుతున్నారు హడావుడిగా జగ్గారావు బుజాల మీంచి తువ్వాలు కప్పుకుని వరండాలో బల్లమీద కూర్చున్నాడు, గదిలోంచి వినిపించే భార్య ప్రసవవేదన తాలూకు నిట్టూర్పులు వింటూ అతనికి చాలా ఖంగారుగా ఉంది మొదటి భార్య మగబిడ్డను ప్రసవించి వెంటనే కన్ను మూసింది

అదొక పల్లెటూరు మంత్రసాని, డాక్టరూ ఎవరన్నా సరే పక్కనున్న పట్నం నుంచి రావాలి వెంకునాయుడు మోతుబరి రైతు అతను కబురు పంపాలే

లేదు వెంకునాయుడు ఇంగ్లీషు చదివిన డాక్టర్ల వైద్యం మీద అతనికి నమ్మకం లేదు పైగా భయం కూడా తమ ఇంట్లో ఎవరికి అనారోగ్యమైనా, తమ పల్లెలో ఉన్న జంగం బసవన్న ఇచ్చే ఆయుర్వేద మందులే వాడతారు అదీకాక అతని కోడలు ప్రసవించి కన్ను మూసింది గవర్నమెంటు హాస్పిటల్లో దాంతో అతని భయం మరింత ఎక్కువైంది

వెంకునాయుడు భార్య నర్సాయమ్మ, కూతుర్ని పుట్టింటికి తీసుకు వెళ్దామని వచ్చిన జగ్గారావు అత్తగారుఅచ్చయ్యమ్మా ఇద్దరూ రమణమ్మ దగ్గర ఉన్నారు రమణమ్మ బాధతో మూలుగుతూంది

"నాన్నా' తొందరగా ప్రసవం కావటానికి ఏదన్నా మందిస్తాడేమో బసవన్నను అడిగితేనో?" తండ్రిని అడిగాడు జగ్గారావు

"కాస్సేపు చూద్దాం-తొలి కాన్పుగదా'" అన్నాడు వెంకునాయుడు ఉయ్యాలలో మనవడు కదలటం చూసి చప్పున ఉయ్యాల ఊపుతూ-

గదిలోంచి కేర్ కేర్ మని ఏడుపువిన్పించింది చివాలున లేచి నిల్చున్నాడు జగ్గారావు ఉయ్యాల వదిలి గది గడపదాకా నడిచి, "ఏమే " అని భార్యను పిలిచాడు వెంకునాయుడు

"ఆఁ వస్తన్నా" అని తలుపు కొంచెం తెరచి సంతోషంతో ముఖం వికసించగా భర్త వైపు ఒకసారి, కొడుకు వైపు ఒకసారీ చూసి "మగబిడ్డ పోలమ్మను వేడి నీళ్ళు మరగబెట్టమన్నాను, చూడండి" అని మళ్ళీ లోపలికి వెళ్ళిపోయింది

"పోలమ్మా!" సంతోషం నిండిన వెంకునాయుడు గొంతు బిగ్గరగా ధ్వనించింది

"ఏం బాబూ'" అంటూ గాబరాగా అక్కడికి వచ్చింది దాసీది

"మన జగ్గారావు బాబుకి-అహ కాదు- కోడలుకి మగబిడ్డ పుట్టాడు, నీళ్ళు కాగినయ్యా?"

"ఆ. మరిగాయండి" అని నవ్వుతో రమణమ్మ ఉన్న గదిలోకి వెళ్ళింది దాసీది

"బొడ్డు కొయ్యకుండా అబ్బాయికి చూపించు నక్షత్ర దోషముండదు" అని భార్యకు విన్పించేలా బయట నుంచి చెప్పాడు వెంకునాయుడు నిజానికి అతనికీ చూడాలని ఆత్రుతగా వుంది తనకి ఒక్కగా నొక్క కొడుకు ఆ కొడుక్కి ఇద్దరు కొడుకులు అతనికి పట్టలేని ఆనందంగా వుంది

రెండుచేతుల్లో అప్పుడే పుట్టిన ఆ పసి కందుని ఎత్తుకొని ఇవతలికి వచ్చింది నర్సాయమ్మ ఆత్రుతగా ఆ బిడ్డవైపు చూశారు తండ్రీ కొడుకులు

గులాబిరంగులో అందంగా బొద్దుగా ఉన్నాడు అబ్బాయి నల్లగా టోపీలా ఉంది జుట్టు తృప్తిగా నిట్టూర్చా రిద్దరూ.

నూనె పిండి రుద్ది నీళ్ళుపోసి మెత్తని బట్టలు పక్క పరచి, అబ్బాయి తలతుడిచి సాంబ్రాణిపొగతో ఆరబెట్టి పక్కమీద పడుకోబెడుతూ లేత బుగ్గలు నిమిరి ఆ చేతులు ముద్దుపెట్టుకొంది నర్సాయమ్మ

అందమైన కొండలు, అటు ఇటు ప్రేమగాలుల మధ్య గీతాలూ, ప్రేమజల పాతాలు చెలరేగడంలో ఆశ్చర్యంలేదు. బి.వి. ప్రసాద్ దర్శకత్వంలో ఎ.పుండరీ కాక్షయ్య నిర్మించే 'ఆరాధన' రంగుల చిత్రంలో ఎన్. టి. రామారావు, వాణిశ్రీ.



"మనవడు అచ్చం మీ పోలికే!" ముసిముసిగా నవ్వింది అచ్చయ్యమ్మ.

"మా ఇంటిబిడ్డ. మా పోలికలు కాక మీ పోలి కెందుకు వస్తుంది? రంగు తాత గారిదీ చెవులూ జుట్టూ మా అబ్బాయి పోలికా ముక్కూ గెడ్డం మీ అమ్మాయి పోలికా ఎదోలా ఉన్నాడు లెండి ఆయువు పోసుకు బ్రతికితే అదే పదివేలు" అంది నర్సాయమ్మ

రమణమ్మ చేత కస్తూరి ఇంగువా మింగించి, వియ్యపురాళ్ళిద్దరూ ఒకరిమీద ఒకరు చలోక్తులు విసురుకొంటూ, స్నానం చేసి బట్టలు మార్చుకొన్నారు

అందరి హృదయాల్లోనూ సంతోషమే వారంతా నిద్రపోయేసరికి మూడుగంటలు దాటింది.

* * *

తెల్లవారుఝామున మజ్జిగ చిలుకుతూన్న, నర్సాయమ్మ ఏదో ధీర్ఘంగా ఆలోచించి కనుబొమలు చిట్లించి వేళ్ళు లెక్కపెట్టుకొంది కవ్వం వదిలి మళ్ళీ లెక్కపెట్టింది మాఘం మొదలు శ్రావణం వరకూ, ఎంత లెక్కపెట్టినా ఏడు నెలలే అవుతూంది ఇహ ఆవిడకి మజ్జిగ చెయ్యాలనిపించలేదు కోడలు నిద్రపోతూన్న గదిలోకి వెళ్ళింది

అలసి ఉన్న రమణమ్మ ఆద మరచి నిద్రపోతూంది



అరెకెన్ లాంతరు ఒత్తి హెచ్చించి, మంచం దగ్గరగా నడిచి మనవడివైపు నిదానంగా చూసిన నర్సాయమ్మ పెదవులు ఏమో గొణుగుతూన్నట్లు కదిలాయి ఎడం చేత్తో బుగ్గలు నొక్కుకొని, 'ఎంతటి జాణవే' అన్నట్లు విస్మయంగా కోడలు వైపు ఒకసారి చూసి, గిరుక్కున వెనుదిరిగి బయటకు వచ్చింది

భర్తా, కొడుకూ నిద్రపోతూన్న గదిలోకి వచ్చింది ఎవరన్నా మెలకువగా ఉన్నారా' అని పరికించింది ఇద్దరూ నిద్ర పోతున్నారు కూతురు గది గడపలో నులకమంచంమీద పడుకొన్న వియ్యపురాలివైపు చూసింది ఆమెకూడా నిద్రపోతూంది.

ఆమెకు ఏ పనీ చెయ్యి పట్టడంలేదు. అటూఇటూ వెన్న తీసి చట్టిలోపెట్టి చట్టి ఉట్టిమీద పెట్టింది. పాలేరు వచ్చి పాల ముంత అడిగితే ఇచ్చింది. 'రాత్రి కోడలు పిల్ల ప్రసవించింది' అని చెప్పబోయి ఆగిపోయింది.

కసవ ఊడ్చి కల్లాపుజల్లింది పోలమ్మ. వాకిట్లో ముగ్గుపెడుతూ "మనవడికి నీళ్ళు పొయ్యరు గదమ్మా ఇయ్యాల. కాస్సేపుండి నీళ్ళు మరగబెడతాను" అంది పోలమ్మ నర్సాయమ్మతో.

"అలాగే చెయ్యి" అని ఉయ్యాల్లోని మనవడు ఏడవటంతో అటు వెళ్ళింది నర్సాయమ్మ. ఉయ్యాల్లో అబ్బాయిని లేవదీసి ఎత్తుకొంటూ "రాత్రంతా నిన్నెవరమూ చూడలేదురా బాబూ! ఆకలేస్తుందా! పాలుతాగుతావా?" అడిగింది ఆప్యాయంగా. అప్పుడే అత్త, అమ్మ, అని చిన్న చిన్న మాటలు పలకడం నేర్చిన పదినెలలు పసివాడిని

ఆ అబ్బాయిని అందరూ 'తాతబాబూ' అని పిలుస్తారు ముద్దుగా

"అత్తమ్మా' తాతబాబుని ఓ సారి నా దగ్గరకు తీసుకు రండి" అంది అత్తగారి మాటలు విన్న రమణమ్మ ఆమెకు విన్పించేలా

ముఖం చిట్లించుకుని పెరటి వాకిలి వైపు మనవణ్ని ఎత్తుకొని వెళ్ళిపోయింది నర్సాయమ్మ

చుట్ట ముట్టించి పెరటి వాకిలి వైపు వచ్చిన భర్తని "ఏమండీ! ఓసారిలా వస్తారా?" అంది నర్సాయమ్మ

ఆమె వెనుక బల్లకొట్లోకి వెళ్ళి "చిన్న మనమడేం చేస్తున్నాడు?" నవ్వుతూ ప్రశ్నించాడు వెంకునాయుడు

అతని చెవి దగ్గర చెయ్యి అడ్డంపెట్టి నెమ్మదిగా "జగ్గారావుకి పెళ్ళయి, వాళ్ళిద్దర్నీ ఒకటి చేసి ఎన్నాళ్ళయిందంటారు?" అడిగింది నర్సాయమ్మ

"మాఘం" అని గట్టిగా వేళ్ళమీద లెక్కలు పెడుతున్న వెంకునాయుణ్ణి 'నెమ్మది' అని హెచ్చరించింది నర్సాయమ్మ

వెంకునాయుడి కనుబొమలు ముడిపడ్డాయ్ రెండు క్షణాల తర్వాత "మన అబ్బాయి పెళ్ళికి ముందు వారింటికోసారి వెళ్ళాడు కాదూ" అడిగాడు భార్యను

"కార్తీకంలో కోడలుపోయింది మార్గశిరంలో ఈ సంబంధం స్థిరంచేసుకున్నాము మార్గశిరం వెళ్ళుదలలో వెళ్లాడు అయితే' ఏమంటారు?"

"అబ్బాయితో మాట్లాడతాను గొడవ చెయ్యకు" అని వెళ్ళిపోయాడు కొట్టు బయటికి వెంకునాయుడు

* * *

మొదట మేనరికం చేశారు జగ్గారావుకి ఆమె సంవత్సరం కాపురంచేసి ఒక మగ బిడ్డను ప్రసవించి కన్నుమూసింది నాయుడుగారికి జగ్గారావు గారాల కొడుకు కావటాన్న అతనికి అన్ని వ్యసనాలూ ఉన్నాయ్ మళ్ళీ కొడుక్కి వెంటనే పెళ్ళి చేసెయ్యటం మంచిది అనుకొన్న వెంకు నాయుడు సంబంధాలకోసం గాలించాడు

రమణమ్మ తండ్రి అప్పలనాయుడు కూడా స్థితిమంతుడే రమణమ్మ ఎనిమిదవ తరగతి వరకూ చదివింది ఒకసారి రెండవ పెళ్ళి అని తటపటాయించినా, మిగతా విషయాల్లో మంచి సంబంధమే అని వారు కోరినట్లుగా కట్నకానుకలిచ్చి ఘనంగా పెళ్ళి జరిపించాడు అయితే సంబంధం మార్గశిరంలోనే నిశ్చయం కావటం వలన, అత్త, కాబోయే భార్యతో మాట్లాడాలంటూ, అత్తవారింటికి వచ్చాడు జగ్గారావు అతనేవో అమ్మాయిని అడగాలంటే అభ్యంతరపెట్టలేదు అప్పలనాయుడు

జగ్గారావు రమణమ్మను వేసిన మొదటి ప్రశ్న "నా బిడ్డను నువ్వు కన్నబిడ్డలా ప్రేమించగలవా?" అని


"నేను కన్నబిడ్డను ఎలా ప్రేమిస్తానో ఇంకా నాకు అనుభవంలేదు కాని చిన్న పిల్లలంటే నాకు చాలా ఇష్టం మా చంటి తమ్ముణ్ణి ఎలా ఎత్తుకొని అన్నం తినిపించి ముద్దుగా చూస్తున్నానో, అలానే మీ బిడ్డ అంటే నాకూ బిడ్డే అవుతాడు కనుక, మన బిడ్డ అనుకొని ప్రేమించగలనేమో'" పెదాలమధ్యన నవ్వు బిగబడుతూ చెప్పింది రమణమ్మ

"ఏమో అనుకున్నాను-గడుసుదానవే!" గలగలా నవ్వాడు జగ్గారావు

రమణమ్మ అందకత్తెలలో లెఖ్ఖ ఆమె రూపం అతన్ని బాగా ఆకర్షించింది "రెండవపెళ్ళివాణ్ణని నీ మనసులో ఏమన్నా వెలితిగా ఉందా'" అడిగాడు

లేదన్నట్లు తల అడ్డంగా ఊపింది రమణమ్మ

"సరే" అని లేచి నిల్చుంటూ "అదే అడగాలనుకొన్నాను నా కొడుకంటే




నాకు ప్రాణం వాణ్ణి నువ్వు ప్రేమగా పెంచాలి" అన్నాడు

తానూ లేచి నిల్చుని "అలాగే" అంది రమణమ్మ

పెళ్ళయి కాపురానికి వచ్చినది మొదలు తాత బాబుని, భర్తకు ఇచ్చిన మాటగా కాక నిజంగానే ప్రేమించింది రమణమ్మ. తాతబాబు కూడా "అమ్మ అమ్మ" అని రమణమ్మకు బాగానే మాలిమి అయ్యాడు సంతోషించాడు జగ్గారావు

తాను పుట్టింటికి వెళ్ళినప్పుడు తాత బాబుని తీసుకువెళ్ళేది రమణమ్మ

కోడలు అణకువనూ, మంచితనాన్ని మెచ్చుకొనేవారు అత్తమామలు

* * *

"బాబూ! జగ్గూ" పిల్చాడు వెంకు నాయుడు చింతచెట్టుకింద రాయి మీద కూర్చొని పళ్ళు తోముకొంటూన్న కొడుకుని.

చెంబూ నీళ్ళతో గబగబా ముఖం కడిగి తండ్రి దగ్గరకు వచ్చి నిల్చున్నాడు జగ్గారావు

"ఇలారా నీతో కొంచం మాట్లాడాలి" అని వీధి కొట్టువైపు నడిచారు వెంకు నాయుడు అనుసరించాడు జగ్గారావు

కొట్టు లోపలికి వెళ్ళాక "చూడు నువ్వు మార్గశిరంలో అత్తవారింటికి వెళ్ళినప్పుడు కోడలితో - అదే ఆ అమ్మాయి దగ్గర చనువు తీసుకు ప్రవర్తించావా!"

"అంటే! ఏమిటి నాన్నా!" అయోమయంగా తండ్రివైపు చూశాడు జగ్గారావు

"కుఱ్ఱవాడు—ఉండు, ఇక్కడే ఉండు వస్తాను" అని కోడలు పడుకొన్న గది వైపు నడిచాడు వెంకునాయుడు

మామగారిని చూస్తూ, వంటిమీద కప్పి ఉన్న బట్ట ఓసారి నిండుగా సవరించుకుని "రండి మామయ్యా" అంది నవ్వుతూ రమణమ్మ

మంచం దగ్గరగా బల్ల లాక్కొని కూర్చుని"పెద్దపెద్ద చెవులూ-నల్లని జుట్టూ

గులాబిరంగులో బొద్దుగా అందంగా, ముట్టుకుంటే కందిపోతాడేమో అన్నంత సుకుమారంగా ఉన్న పసివాడివైపు పరిశీలనగా నాలుగు క్షణాలు చూసి, చివాలున లేచి బయటకువస్తూ కొంచం ఆగి, ఏదో మరిచిపోయి మళ్ళీ గుర్తువచ్చినట్లు "అమ్మా ఒంట్లో బాగానే ఉంది కదూ!" అని కోడల్ని పలకరించాడు

"బాగానే ఉంది మామయ్యా!" నవ్వుతూ జవాబిచ్చింది రమణమ్మ

"జగ్గూ-ఆ అమ్మాయితో నువ్వు పెళ్లి కాక పూర్వం " ఎలా అడగాలో తోచక ఆగిపోయాడు తిరిగినచ్చాక వెంకు నాయుడు

"ఏమిటి మీరు అడిగేది? పెళ్ళి కాక పూర్వం "

"కుర్రాడు ఇప్పుడు రమణమ్మకు పుట్టిన కుర్రవాడు నెలలు నిండాకే పుట్టాడు "

"అయితే "

"నీకు పెళ్ళయి రమణమ్మ కాపురానికి వచ్చి ఏడునెలలే అయ్యింది "

షాక్ తిన్నట్లు నొరావలించాడు జగ్గారావు

రెండు క్షణాలు పెదవులు చేత్తో రాసుకుంటూ-ఏదో నిశ్చయానికి వచ్చినట్లు "ప్చ్, పోన్లె మన కులంలో మారు మనువులున్నాయ్ ఎవరెన్నా ఊసులెట్టుకుంటే- పెళ్ళికాకముందునుంచీ కలిసీమెలిసీ ఉన్నామని చెప్పు" అన్నాడు వెంకునాయుడు

"అదేం కుదరదు నేను దాన్ని ఏలుకోను" అప్పటప్పటికే జగ్గారావు ముఖం కోపంతో జేవురించింది కనుగవ ఎర్రబారాయ్

"నువ్వు లక్షమందిని చూస్తున్నావ్! ఏదో పొరపాటు జరిగిపోయి ఉంటుంది కుర్రాడు బాగున్నాడు "

"ఛ ఛ వాడీ యింట్లో ఉంటే నేనుండను "

"జగ్గూ- ఆలోచించరా నిదానంగా "

"ఇంకే ఆలోచనా లేదు దాన్ని తగిలెయ్యండింట్లోంచి" ఆకోపంలో వివేకం నశించిన జగ్గారావు గట్టిగా అని పొలానికి వెళ్ళిపోయాడు


* * *

"ఏడు నెలలకు పుట్టిన బిడ్డకు అంత జుట్టూ కనుబొమలూ వుంటాయా వదినా" అని ప్రశ్నించిన వియ్యపురాలి మాటకు జవాబివ్వలేకపోయింది అచ్చియమ్మ

ఇంకా కోడలు బుద్ధి మంచిదికాదన్న అనుమానం నర్సాయమ్మ వెలిబుచ్చటం సహించలేని అచ్చియ్యమ్మ "పోన్లెండి, దాని బుద్ధి మీకు నచ్చకపోతే మా ఇంటికి తోలెయ్యండి" అని అక్కడ నిలవకుండా కూతురి గదిలోకి వెళ్ళి నర్సాయమ్మ అన్నమాట కూతురి చెవి దగ్గర గుసగుసలాడి "నేను ఇంటికి వెళ్ళి మీ నాన్నను తీసుకొని వస్తాను జగ్గారావు కోపంతో పొలానికి పోయాడు మీ అత్తామామ కోపంగా వున్నారు" అంది

రమణమ్మ కనుల నిండుగా నీరూరింది కదులుతూన్న బిడ్డను చేతుల్లోకి తీసుకొని హృదయానికి హత్తుకొంది

వెళ్ళి రేపు ఉదయానికి పత్యం సరుకులన్నీ పట్టుకు వస్తాను అని వియ్యంకుడికీ వియ్యపురాలికీ చెప్పింది




ఎవరూ ఏమీ మాట్లాడలేదు

మధ్యాహ్నం పన్నెండు గంటలవేళ రమణమ్మ మంచం దగ్గరున్న బల్లమీద కాఫీ గ్లాసుపెట్టి వెళ్ళిపోతూన్న అత్తగార్ని 'అత్తమ్మా'" పిలిచింది రమణమ్మ

వెనుదిరిగి కోడలి వైపు నిరసనగా, అసహ్యంగా చూసింది నర్సాయమ్మ

"బాబుకి కొంచం తలకి నూనె "

గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయిందామె

తర్వాత ఆకలికి కేర్ కేర్‌న ఏడుస్తూన్న బిడ్డను హృదయానికి హత్తుకొని నిద్ర పుచ్చింది పోనీ చంటి బిడ్డకు కొంచం పాలు కావాలని ఎవర్ని అడగాలన్నా ఆమెకు భయంగా వుంది అందరూ ఆమె వైపు అసహ్యంగా, చురుగ్గా చూస్తున్నారు ఆ అర్ధరాత్రి నీళ్ళుపోసి పడుకోబెట్టిన బాబుకింక ఉగ్గు పాలు, నూనె ఎవ్వరూ ఇవ్వటం లేదు

జగ్గారావు రెండు రోజులు ఇంటికే రాలేదు తండ్రి ఎంతో నచ్చజెప్పిన మీదట, భార్యను ఏలుకోటానికి సమ్మతించాడు గాని, ఆమెకు పుట్టిన బిడ్డను భరించనన్నాడు ఆ బిడ్డ ముఖం చూడనన్నాడు ఆ బిడ్డ తన ఇంట్లో వుండటానికి వీల్లేదన్నాడు

ఏదో చేద్దాం రమ్మని కొడుకుని ఇంటికి తీసుకువచ్చాడు వెంకునాయుడు అవ్వాళ అత్తగారు పత్యం మెతుకులు ముందు పడేసి వెళ్ళిపోతే, తినాలనిపించలేదు, రమణమ్మకు కాని తాను అన్నం తింటే రెండు రోజులై ఏడ్చి అలసి సొమ్మసిల్లిపోతూన్న కొడుకు గొంతు తడుస్తుందని అన్నం తింది రేపు వస్తానని వెళ్ళిన తల్లి ఏ కారణంగానో తిరిగి రాలేదింకా

జగ్గారావు అన్నం ముందు కూర్చున్నాడు చంటివాడు ఏడ్చాడు చివాలున లేచి వెళ్ళిపోయాడు జగ్గారావు

వారిది పరువు మర్యాదలుగల కుటుంబ మని పేరు పొందింది కోడలి మూలంగా అప్రతిష్ట వస్తూందే అని అందరూ విస విసలాడిపోతున్నారు

ఆ రాత్రి, నమ్మకమైన రైతు తానేమి చెయ్యమన్నా గుట్టు చప్పుడు కాకుండా చేసే కోటిగాడిని పిల్చి, ముఖమంతా విషాధ మలుముకోగా, విషయం వివరించి "ఏం చేద్దాంరా?" అన్నాడు వెంకు నాయుడు

"ఛ! ఆ కుర్రోడుంటే మనకి మచ్చండి!" అన్నాడు కోటిగాడు

పాపభీతి వెనకాడుతున్నా పరువుకోసం






ఏదో నిశ్చయానికి వచ్చాడు వెంకు నాయుడు

*　　*　　*

మధ్యాహ్నం మగత నిద్రలో ఒరిగి పోయిన రమణమ్మకు మెలకువ వచ్చింది. తిన పక్కలో వున్న బిడ్డ కోసం చూసింది

లేడు ఆమె గుండె దడ దడలాడింది ఎవరు తీశారు? ఏమైపోయాడు? తాను నిద్ర పోతూన్నప్పుడు వెంకునాయుడు పసి బిడ్డను తీసుకెళ్ళి కోటిగాడి చేతిలో పెట్టాడని ఆమెకేం తెల్సు? 'అత్తమ్మా! అత్తమ్మా!' పిల్చింది అత్తగార్ని గట్టిగా

అప్పుడే వచ్చిన వియ్యపురాలి దగ్గర మనవడు పోయిన సంగతి చెప్పి కనులు వత్తుకుంటూంది నర్సాయమ్మ

అచ్చయ్యమ్మ గట్టిగానే రాగం పెట్టింది

తల్లి ఏడుపు వినరావటంతో గ్రహించింది రమణమ్మ, తన బిడ్డది మామూలు చావుకాదు ఆమె హృదయంలో అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయ్, లేచి అత్తా తల్లీ వున్న దగ్గిరకు వచ్చింది

"ఏడీ నా బాబు? ఏలా చచ్చిపోయాడు నాకు తెలియకుండా ఎందుకు తీసుకు పోయారు?" అరిచినట్టు అడిగింది రమణమ్మ

"లోపలికి పదవే, సిగ్గు మాలినదానా" గసిరింది నర్సాయమ్మ

"సిగ్గుమాలిన పని నా కూతురు ఏం చేసింది?" అన్న అచ్చయమ్మ ప్రశ్నకు నెమ్మదిగా జవాబిచ్చి, "ఏమంటా విప్పుడు? అయినా నీ బిడ్డ నెవరూ చంపలేదు" అని అచ్చయమ్మ వైపు తిరిగి "ఒళ్ళంతా

నీలం అయిపోయింది వెక్కిళ్ళు రావటం ప్రారంభించాయి ఇవ్వాళ రోజు మంచిది కాదు అందుకని ఇంట్లోంచి బయట పడేశాం తప్పా? వాడు బ్రతికుంటె మీ కూతురు మీ ఇంటికి వచ్చేది నీ కూతురు అదృష్టవంతురాలు వాడు చచ్చి మన పరువు నిలబెట్టాడు" అంది నర్సాయమ్మ

తల వంచుకున్నారు తల్లీ కూతుళ్ళు


గిరుక్కున గదిలోకి వెళ్ళి మంచం మీద పడుకొని వెక్కి వెక్కి ఏడ్చింది రమణమ్మ తానూ రామునాయుడూ మన సిచ్చి పుచ్చుకున్నారు పెద్దలూ అంగీక రించారు తమ పెళ్ళికి ఇద్దరి పొలాలూ పక్క పక్కన కావటంతో కలిసి తిరిగే వారు పెళ్ళి ముహూర్తం నిశ్చయమైంది

ఓనాటి సాయంత్రం తమ పొలంలో వున్న పెంకుటింట్లో రామునాయుడూ తనూ ఏకాంతంలో గడిపారు రామునాయుడు తన భర్తే అనే విశ్వాసంతో తన సర్వ స్వము అర్పించింది పెళ్ళి వారం రోజు లుందనగా పట్నం వెళ్ళిన రామునాయడు లారీక్రిందపడి మరణించాడు తానెంతో కుమిలి కుమలి ఏడ్చింది తన తలిదండ్రు లెంతగానో విచారించారు

మరొక రెండు నెలలనాడు తనకు జగ్గారావుతో వివాహ మయ్యింది

"ఏడవకమ్మా' తల నెప్పి వస్తుంది. జ్వరం వస్తుంది" అని తల్లి తల నిమిరి ఓదారుస్తూంది

రమణమ్మ హృదయంలో దవానలం రాజుకుంటూంది తాను, తన భర్త బిడ్డను తల్లిలా ప్రేమించాలి తన బిడ్డను, తన భర్తకు హత్య చేయించడానికి హక్కేమి టంది' అయినా ఒకర్ని చంపే అధికారం




ఇంకొకరి కెలా వుంటుంది? రెండు రోజులుగా ఇంట్లోని గుస గుసలు ఆమె పసిగట్టకపోలేదు తనను అనుమానిస్తు న్నారనీ, తన భర్త మరీ తన బిడ్డను ఏవ



గించుకొంటున్నాడనీ గ్రహించింది అతను తన ఎదట బడితే, అడగాలనుకొంది నీ వలన మరొక స్త్రీకి పుట్టిన బిడ్డను నేను ప్రేమించి పెంచుతాను, నాకు పుట్టిన ఈ నిర్భాగ్య శిశువుకు నీ పంచన,నీకొడుకుగా పెరిగే వరం ప్రసాదించు నీ బిడ్డకు నేను తల్లినయినట్లే, నా బిడ్డకు నువ్వు తండ్రివి కా నీకు యావత్ జీవితం కృతజ్ఞురాలై ఉంటాను అని ప్రార్థించాలనుకొంది అతనామె దరిదాపులకే రాలేదు అతనికి తన గత జీనిత చరిత్రంతా చెప్పి, ఎమైనా శిక్ష తనకు విధించమని కోరాలనుకుంది అంతేకాని ఏ పాపం ఎరుగని పసివాడు బలయిపోతాడని ఆమె ఊహించలేదు వళ్లు నీలమయి వెక్కిళ్ళు వచ్చి పోయాడన్న మాట ఆమెకు ఏమాత్రం నమ్మకం కలిగించటం లేదు వీరి పరువు ప్రతిష్టలకి భంగమని పసివాణ్ణి హత్య చేశారు కిరాతకులు ఇదే ఆమె నమ్మకం

నాయుడుగారి కోడలుకి మగపిల్లాడు ప్రాకింది పోలమ్మా, కోటిగాడు మినహా మరెవ్వరికీ బిడ్డను చూసే అవకాశమివ్వనివ్వలేదు వెంకునాయుడు నెలతక్కువతో పుట్టాడు ఏమిటి చూస్తారు? అని వచ్చిన ఇరుగు పొరుగుల్ని వీధిలోంచే పంపించేశారు ఎవ్వరితో ఏమీ చెప్పకూడదని పోలమ్మను హెచ్చరించారు

మర్నాటికి జ్వరం వచ్చింది రమణమ్మకు ఆమెకు బ్రతకాలని లేదు రామునాయుడు పోయినప్పుడే, తన జీవితం నాశన మయ్యింది పెద్దల వత్తిడివలనా, వాళ్ళ హితవులు విని జగ్గారావుతో పెళ్ళికి తల వంచింది కాని తన బిడ్డ హత్యకు కారకుడైన ఆ భర్తతో తానెలా కాపురం చెయ్యగలదు? అతని ముఖం చూసినప్పుడల్లా తన అందమైన బాబు గుర్తు రాక మానడు ఆ రంపపు కోత, అగ్నిజ్వాల హృదయంలో దాచుకొని అతని కౌగిలిలో కరిగిపోలేదు అతని బిడ్డలకు తల్లికాలేదు

గూట్లో వున్న నల్లుల మందు సీసాపై ఆమె దృష్టి బడింది పెదవులు బిగబట్టి బరువుగాఊపిరి పీల్చింది

మర్నాటి ఉదయం, రమణమ్మను తట్టి పిల్చిన అచ్చయమ్మ కెవ్వున అరచింది రమణమ్మ శరీరం మంచు గడ్డలా వుంది నీలంగా వుంది రమణమ్మ చచ్చిపోయింది రాగం లంకించుకుంది అచ్చయమ్మ

ఇరుగు పొరుగులు మూగి శవాన్ని చూసి గుసగుసలాడుతున్నారు, మామూలు చావు అయివుండదని

కరణం మునసబులకు కబురు చేసక ముందే, గబగబా దహన క్రియలు జరిపించేశాడు వెంకునాయుడు తర్వాత వారికి